




'స్పిటల్ కాజువాలిటి వార్డు ముందు అసహనంగా కూర్చున్నాడు సోమరాజు. ర్డులో డాక్టరు ఎవరితోనో ఫోనులో వ్వుతూ మాట్లాడుతున్నాడు. నర్స్... ంరో నర్స్‌తో ఏదో మాట్లాడుతోంది. సోమరాజు భార్య లోపల పరీక్షచేసే గదిలో మూలుగుతోంది. ఆమె మూలుగు, బాధ సోమరాజులో కల్గించిన కంగారు డ్యూటీలో వున్న డాక్టరుకి, నర్స్‌కి కల్గించలేదు.

టైము ఏడుగంట లవుతోంది. రెండు గంటల బట్టి కడుపు నొప్పితో మెలికలు తిరిగిపోతున్న భార్యను సోమరాజు అరగంట క్రితం హాస్పిటల్‌కి తీసుకొచ్చేడు. ఇరవై నిమిషాల క్రితం డాక్టరు, నర్సు కల్సి పరీక్ష చేశారు. ఆ తర్వాత నర్స్‌తో ఏదో చెప్పి డాక్టరు వచ్చి ఆ కుర్చీలో కూర్చుని, ఎవరికో ఫోను చేశాడు. అంతే! ఆ తర్వాత ఉలుకు పలుకు లేకుండా పదినిమిషాలు గడిచిపోయేయి. ఇప్పుడెక్కడ నుంచో ఫోన్ కాల్. డాక్టరు నవ్వుతూ మాట్లాడుతున్నాడు.

"ఎలా వుందీ?" సోమరాజు ఆరోసారి ఆతృతగా నర్సుని అడిగేడు.

"మీరలాకూర్చోండి,డాక్టరుచూస్తారు?" బయట ఉన్న బల్ల చూపిస్తూ— 'గెట్ అవుట్' అనే మాటను హస్తాభినయంతో పలికిందామె.

సోమరాజు చేసేది లేక వచ్చి బల్లమీద కూర్చున్నాడు. 'అంతే ఈ హాస్పిటల్స్— ప్రభుత్వ హాస్పిటల్ అంటే... ప్రాణాలు తృణప్రాయాలు. అంత మాత్రం చేత తన బోటి గుమస్తా నర్సింగ్ హోమ్‌కి వెళ్లనూ లేదు. ఇక్కడ జరిగే అవకతవకలకు బాధ పడకుండా ఉండనూలేదు' అనుకున్నాడు సోమరాజు.

లోపల్నుంచి మూలుగు గట్టిగా వినపడు తోంది. సోమరాజు కూర్చోలేక లేచి లోపలకు నడిచేడు.

భార్య కడుపు చేత్తో పట్టుకుని విపరీతంగా బాధ పడుతోంది.

"ఏమండీ! నొప్పి. డాక్టరు చూసి వెళ్లి పోయేరు. ఏమన్నారూ?" అడిగిందామె బాధతో మెలికలు తిరుగుతూ.

'అవును. ఏమన్నారూ?' గొణుక్కుని ధైర్యం తెచ్చుకొని అక్కడ నుండి డాక్టరు దగ్గరకు నడిచేడు సోమరాజు.

'ఏమిటండీ! వచ్చి అరగంటయింది చూసి వూరుకున్నారు ఏదైనా ఇంజక్షన్ ఇవ్వండి. బాధ పడుతోంది!'

డాక్టరు తలెత్తి ఏమి కావాలన్నట్లు చూశాడు. సోమరాజుకి అందామనుకున్న మాటలు గుర్తులేదు

"నా భార్య నొప్పి..."

"చూశాను. సర్జరి వార్డుకి ఫోనుచేశాను. డాక్టరొస్తారు. మీరు అలా కూర్చోండి."

మెడికల్ జర్నల్‌లోకి తలొంచుకున్నాడు డాక్టరు. సోమరాజు మళ్లా బయట బల్ల మీదకు చేరేడు.

'ఆ డాక్టరు ఎప్పుడొస్తాడో, ఏమిటో! వచ్చి అతగాడు చూసి సర్జన్ రావాలని వెళ్లిపోతే!'

దూరంగా బూట్ల చప్పుడు వినిపించింది. 'బహుశా సర్జరి డాక్టరు వస్తున్నాడేమో' అనుకుంటూ లేచి నిలబడ్డాడు సోమరాజు.

వార్డుబోయ్ వచ్చి కాజువాలిటి లోపలకు వెళ్లేడు. సోమరాజు నిట్టూర్చి కూర్చు న్నాడు.

సోమరాజుకి అయిదునిమిషాలు, అయిదు యుగాలుగా గడిచిన తర్వాత డాక్టరొచ్చేడు. కాజువాలిటిలోకి వెళ్లబోతుంటే—

"సార్! నా మిసెస్ కడుపునొప్పి ... రెండు గంటలబట్టి" అన్నాడు సోమరాజు కంగారుగా.

డాక్టరు తలూపి లోపలికి వెళ్లిపోయేడు

లోపలికెళ్తున్న డాక్టరుని చూసిన తర్వాత సోమరాజుకి ఆ డాక్టర్ని ఎక్కడో చూసినట్లని

పించింది. 'ఎక్కడా చూసింది? ఎక్కడ చూశాడూ? తన కాలేజీ మేట్ కాదు కదా? పి. యు. సి. లో డాక్టరు అవదామని తను సైన్సు గ్రూపు తీసుకొన్నాడు. తనలాగే మరో ఎనభై మంది తీసుకున్నారు. అయితే ఎవరికి క్లాసు రాలేదు. కాలేజీ మేట్ కాదు.

ఇక బంధువా? వరంగల్ పెదనాన్న మూడో అల్లుడు ఈ ఊళ్లో డాక్టరని చెప్పినట్లు గుర్తు. అతనా? అతన్ని ఎప్పుడూ చూడలేదే.

కొంపదీసి ఆ మధ్య... పెద్దబావ తోడల్లుడు మెడికల్ రిప్రజెంటేటివ్‌గాడు, ఇంట్లో నాలుగు రోజులు తిష్ఠవేశాడు. ఆఖరిరోజు తిన్న బాకీ తీర్చడాని కన్నట్లు సినిమాకు లాక్కుని వెళ్లేడు. ఆ సినిమాలో ఎవరో డాక్టరుని పరిచయం చేశాడు...ఇతగాడ్సేనా?'

సోమరాజు జ్ఞాపకశక్తికి పదును పెట్టి ఆలోచించేడు. అతని ఊహాకందటం లేదు.

'జ్ఞాపకం వస్తే బాగుండును. సరైన వైద్యం జరుగుతుంది.'

సోమరాజు తన ఆలోచనలో తనున్నాడు.

డాక్టరు రోగిని పరీక్షచేసి వచ్చి సి. యమ్. ఓ. తో ఏదో మాట్లాడి... వార్డుబోయ్‌తో సహా బయట కొచ్చేడు.

సోమరాజు లేచి నిలబడ్డాడు.

'సార్! ఎలా వుంది?'

"ప్రస్తుతం నొప్పి తగ్గింది. కానీ మళ్లా రావచ్చు." అంటూ డాక్టరు నడిచి వెళ్లిపోయేడు పక్క వార్డులోకి. వార్డు బోయ్ డాక్టరును అనుసరించేడు.

'మళ్లా రావచ్చా? అయితే ఏం చేయాలి? ఏమైనా ఇంజక్షన్ చేశారా? ఎవరు ఏం చెప్పరేం? పోనీ... లోపలున్న డాక్టర్ని అడిగితే... ఆయనేం చెప్పగలడు. పరీక్షచేసిందాయన కాదు కదా?' ఆలోచిస్తూ నిలబడ్డాడు సోమరాజు.

లోపల నుంచి మూలుగు లేదు వెళ్లి తొంగిచూశాడా గదిలోకి. ఆమె నిద్రపోతోంది.

'ప్రస్తుతం ప్రాణభయం లేదు.' అనుకుంటూ మళ్లా వరండాలో కొచ్చేడు. డాక్టరు వెనకనే వెళ్లిన వార్డు బోయ్ తిరిగొస్తున్నాడు.

'ఇతన్ని అడిగితే' అనిపించింది సోమరాజుకి. "చూడు బాబూ! డాక్టరుగారు మళ్లీ రావచ్చంటున్నారు... మరి ఏంచేస్తారూ?"

"రావచ్చనే అన్నారు..." అన్నాడు వార్డుబోయ్

"మరేంచేయాలి?"

వార్డుబోయ్ ఇటు, అటు చూసి సిగరెట్ ముట్టించి పొగ గుండెల్లోకి పీల్చి "జాయిన్ చేయాలి" అన్నాడు.

"జాయిన్ చేద్దాం"

"చేయచ్చు కానీ... బెడ్స్ ఖాళీ ఉండద్దూ!"

సోమరాజు మాట్లాడలేదు.

"ఓ పని చేయండి. తీసికెళ్లి మళ్లా నొప్పి వస్తే, తీసుకురండి. ఇంకేం చేస్తారూ?"

"నొప్పి వచ్చినప్పుడు గిలగిలలాడిపోయింది. పట్టుకుని తీసుకురావటం కష్టమయిపోయింది."

"నిజమే. తీసుకొచ్చేసరికి ఆలస్యం అయిపోవచ్చు" అన్నాడు వార్డుబోయ్, పొగ గట్టిగా లాగి.

"డాక్టరుగారు ప్రమాదం అన్నారా?" కంగారుగా అడిగేడు సోమరాజు.

"ఆయనేం అనలేదు. రోజుకి వంద కేసులు చూస్తాం. మాకు తెలియదా? విడ్మిట్ చేస్తే బెటర్."

"పోనీ డాక్టరుగారితో నేను మాట్లాడచ్చా!"

"మాట్లాడటానికాయన, ఆపరేషన్ థియేటర్‌లోకి వెళ్లిపోయేరు."

"మరెలాగ"

"ఏముంది! జాయిన్ చేయాలంటే, బెడ్‌కి వంద దాటిపోతుంది."

సోమరాజు చెవులకు ఆఖరి మాట స్పష్టంగా విన్పించింది.

"ఏంటి?" అడిగేడు వివరాలు తెల్సుకొనే ఉద్దేశంతో.

"ఏం లేదు. నే వెళ్లాలి. నా కెందుకీ గోల." సిగరెట్ పారేసి వెళ్లబోయేడు బోయ్.

"చూడు బాబూ! ప్లీజ్ పూర్తిగా చెప్పు. ఇక్కడ పరిస్థితి నాకు తెలియదు. నువ్వు కనక ఈ మాత్రమైనా..."


"చెప్పడాని కేముంది. నేనేం మధ్యవర్తిని కాను. కాని ఇక్కడ వంద రూపాయలు ఇస్తే...బెడ్ దొరుకుతుంది. ఆమెని జాయిన్ చేస్తే బెటర్. మళ్లీ నొప్పి వచ్చినా డాక్టర్లు ఉంటారు." ముంత దాచలేదు సరికదా! బద్దలు కొట్టి చెప్పాడు వార్డుబోయ్.

"ఆరి ముండాకొడుకులు...ఎంతపబ్లిక్‌గ అడుగుతున్నారు. పేరుకు ప్రభుత్వ ఆసుపత్రి... ఏం ప్రభుత్వమో! కళ్లు మూసుకుని నడుస్తుంటే... ఇక్కడ వీళ్లు వార్డుబోయ్‌ల ద్వారా... మింగేస్తుంటారు..."

"ఎవరి కివ్వాలి?" ఆలోచనలు అణుచుకుంటూ అడిగేడు సోమరాజు.

"వందరూపాయలు రడీగా వున్నాయా?"

"లేవు. వెళ్లి ఎవరి కాళ్లయినా... పట్టుకుని తేవాలి. వందకు తక్కువయితే పని జరగదా?"



పురుషులకు ధీటైన రూపం కోసం

శేఠ్

బనియన్లు

డ్రాయర్లు



డీలరు : ఫాబ్రిక్స్ ఇండియా,
ప్రకాశం చౌక్, గుంటూరు–2.

నవరత్న వెరైటీ ప్రచురణలు

1981లో విడుదలైన

మా సరికొత్త నవలలు

జొన్నలగడ్డ లలితాదేవి

| | |
|---|---|
| వెలిగించని దీపాలు | 12—00 |
| బంగారు సంకెళ్ళు | 9—50 |
| కళ్యాణి | 9—50 |

యామినీ సరస్వతి

| | |
|---|---|
| కల్హార కలిక | 12—00 |
| దాంపత్యనౌక | 9—00 |
| విరిజల్లు | 15—00 |
| కీర్తిరథం | 8—00 |
| రాగవాహిని | 11—00 |

శ్రీమతి శ్రీదేవి

| | |
|---|---|
| అనాఘ్రాత పుష్పం | 9—00 |
| బహుదూరపు బాటసారి | 7—00 |

ఎన్. భారతీదేవి

| | |
|---|---|
| దాంపత్యాలు | 10—00 |
| భిన్న స్వరాలు | 10—00 |
| సంసార సుఖం | 10—00 |
| ప్రేమబంధం | 11—00 |
| సౌందర్య | 11—00 |
| ట్రీట్‌మెంట్ | 10—00 |
| డాక్టరమ్మ | 10—00 |
| మగువకు కావలసిందేమిటి? | 11—00 |

మీకు కావలసిన పుస్తకాల ధరలో ఒక రూపాయి తగ్గించి M. ). పంపండి. ఆరూపాయికి V P. పెట్టి పంపుతాము.

నవరత్న బుక్ సెంటర్

ఏలూరురోడ్, విజయవాడ–2.

## మనవు ప్రభుత్వం

"జరగటానికి... మానటానికి నా చేతిలో పనా? 'సర్జరి వార్డులో బెడ్ వుందా!' అని బయట బోర్డయితే లేదుకాని అందరికీ తెలుసున్నదే."

సోమరాజు క్షణం ఆలోచించేడు. అతని కంటికి బాధతో మూలుగుతున్న భార్య కన పడింది.

"సరే. తెచ్చి ఎవరికివ్వాలి" అడిగేడు.

"తీసికొచ్చి నాతో చెప్పండి."

"అంతవరకు... ఆదొక్కతె..."

"ఏదో బ్రదర్లీగా మీరు మాట్లాడేరు కన్క, మీ రొచ్చేదాకా నేను చూస్తూ వుంటాను. ఆమె నిద్రపోతున్నారుగా...మీరు వెళ్ళిరండి."

సోమరాజు తలూపి థాంక్స్ చెప్పి, భార్య నోసారి చూసి రిక్షా ఎక్కేడు.

గంటన్నర తర్వాత కాని సోమరాజు మళ్ళా ఆసుపత్రికి చేరలేకపోయేడు. అవసరాలకు ఆదుకునే మిత్రుడు విశ్వనాథరావు ఊళ్లో లేడు. ఒకళ్లిద్దర్ని అడిగి లేదనిపించుకుని, ఆఫీసు హెడ్‌క్లర్కు ఇంటికెళ్లి రెండొందలు సంపాదించి ఆసుపత్రికి చేరేడు.

ఆ వేళకు కాజువాలిటిలో ఇందాక ఉన్న పి. యమ్. ఒ. అయితే ఉన్నాడు కాని లోపల గదిలో పేషంటు లేదు. సోమరాజుకి గుండె ఆగినంత పనయింది.

"సార్! నా వైఫ్..."

"ఆమె...మీ భార్యా!"

పెదాలు తడి ఆరిపోతుంటే తలూపేడు.

"మీరెక్కడికెళ్లారు. ఆమెను ఆపరేషన్ థియేటర్‌కి తీసుకెళ్లారు. వెళ్లి థియేటర్ దగ్గర కాని, సర్జికల్ వార్డులో కాని అడగండి."

సోమరాజుకి గుండెలెవరో పొడిచి పడుతు న్నట్లుగా అన్పించింది. 'ఆపరేషనా? ఏం కాలేదు కదా?'

"డోంట్ వర్రి. షి విల్‌బి ఆల్‌రైట్. మేడమీదకు వెళ్ళండి" అన్నాడు పి.యమ్.ఒ.

సర్జికల్ వార్డు దగ్గరకు ఎలా నడిచొచ్చాడో సోమరాజుకే తెలియదు. వచ్చి వార్డులోకి తొంగి చూశాడు. మధ్యనున్న మొదటి మంచం మీద భార్య స్పృహలేకుండా ఉంది. కాజువాలిటిలో ఆమెను పరీక్షచేసిన డాక్టరు ఇంజక్షన్ ఇస్తున్నాడు.

రెండు అంగల్లో ఆ...లకలి ...సార... స్నాడు.

"ఉష్" అంది నర్సు.

డాక్టరు ఇంజక్షను యిచ్చి వెనక్కి తిరిగి, సోమరాజును చూసి,

"ఎక్కడికెళ్ళేరూ?..." అడిగేడు.

"ఏమైంది..." ఆత్రుతగా అడిగేడు.

"ఆపరేషన్ చేయాల్సి వచ్చింది... షి ఈజ్ ఆల్ రైట్... కాస్సేపటిలో తెలివి రావచ్చు" అంటూ డాక్టరు తన గదిలోకి వెళ్లేడు.

సోమరాజు తన భార్యకేసి చూశాడు ఆమె ప్రశాంతంగా నిద్రపోతోంది. 'ఆపరేషన్ అనగానే ఎంత కంగారు పడిందో... తను సమయానికి దగ్గర లేకుండా పోయేడు...'

అయిదు నిమిషాలు అక్కడే నిలబడ్డాడు.

"ఎవరినైనా ఆడవాళ్ళని పంపండి మీ రిక్కడ ఉండకూడదు. దయచేసి వెళ్ళండి" అంది నర్సు.

సోమరాజు నిట్టూర్చి... వెనక్కి తిరిగేడు 'అత్తగారికి టెలిగ్రాం ఇస్తే బెటర్... అంత వరకు పని మనిషి...' ఆలోచిస్తూ నడుస్తున్నాడు.

డాక్టరు గదిలో కూర్చుని ఎక్స్‌రే ఏదో చూస్తున్నాడు. సోమరాజు గదిలోకి నడిచేడు.

"రండి. కూర్చోండి" డాక్టరు ఆహ్వానించేడు.

"సార్! ఆపరేషన్..."

"బాగానే జరిగింది. ఎపెండిసైటిస్... మీరెటు పోయేరో తెలియదు. ఎనీ హౌ...షి విల్ బి ఆల్ రైట్."

"థాంక్...యు డాక్టర్..."

సోమరాజు జేబులో చేయిపెట్టి, ఒక వందనోటు తీసి టేబిల్‌మీద ఉంచి "నేను వచ్చేలోపునే... బెడ్..." నసిగేడు.

డాక్టరు కనుబొమ్మ లెగరేశాడు.

'సరిపోదా... ఆపరేషన్... చేశాడు కన్క మరో వంద ఇవ్వాలా... వార్డుబోయ్... ఎక్కడకు పోమేడో' అనుకుంటూ మరో వంద కూడా తీసి టేబిల్ మీదుంచి "ఆప-రేషన్‌కి..." ఆగేడు సోమరాజు!

డాక్టరు రెండు వందనోట్ల మీద పేపర్ వెయిట్ ఉంచి "వార్డుబోయ్ చెప్పేడా? అడిగేడు.

సోమరాజు తలూపేడు

## 13–2–1981 శుక్రవారం మొదలు
## 19–2 1981 గురువారం వరకు

# వారఫలం

మేషం : సజ్జన సాంగత్యం, సహజంగా ఆలోచనం, సమయానికి తగిన పద్ధతులు అవలంబించటంచేత, ఆదాయం, అనుకూలత, ఆశించిన ధనం అందటం, విలువగల వస్తు సేకరణ, రాజకీయ రంగాన వృద్ధి ఈ వార ఫలంగా గ్రహించండి. స్త్రీలకు:— కళారంగంలో, సంఘంలో; విద్యా వైజ్ఞానిక విషయాలలో మంచి రాణింపుగల వారం.

వృషభం : రాశికి పంచమ స్థానంలోగల, గ్రహాలు, అన్నివిధాలా మేలు చేకూర్చగలవు. అయితే ఆరోగ్యలోపం కనిపించటం, రాజకీయంగానో, వ్యాపార విషయంలోనో అనుకోని, ఆశించని ఇబ్బందు లెదురవుతవి. స్త్రీలకు:— అనుకున్నట్లు ధనం అందుతుంది. ఉద్యోగ విషయంలో ఆశించిన ఫలం, క్రీడావనిలో విశేషానుకూలత లభించుట నిశ్చయం.

మిథునం : మీకన్న పై అంతస్తులో ఉన్న వారు, మిత్రులు, బంధువర్గయులు సమయానికి ఆదుకోనగలరు. ఆరోగ్య లోపం కనిపించినా పెద్దగా బాధాకరంగాదు. ధన సేకరణకు, ధాన్య సేకరణకు, విలాస వస్తు సేకరణకు అవకాశ మున్నది. స్త్రీలకు:— నగలు కొనటం, వ్యాపారం చేసేవారికి లాభించటం, ఉద్యోగంలో చాలమందికి అనుకూలత సంభవింపనున్నది.

కర్కాటకం : మీకు, అనుకోకుండ ధన లబ్ధిగలదు. వ్యాపారం సర్వానుకూలంగా సాగనున్నది. వైద్య వృత్తిలోని వారికి, రచనావ్యాసంగం సర్వానుకూలత చేకూర్చనున్నది. మిత్ర సహాయం, శుభ కార్య ప్రస్తావనలకు, ఒకవేళ కార్యనిర్వాహణకు అనుకూలవారం. స్త్రీలకు:—తమ ఉద్యోగంలో ఆనందం, అనుకూలం, ఆదాయం, అవసరాలకు ధనం చేతికందగలమార్గం గలవారం.

సింహం : క్రీడా రంగంలో, రాజకీయ రంగంలో, వ్యాపార రంగంలో, ఒడిదుడుకులు తట్టుకోవటం, గౌరవానికి ప్రయత్నించటం, సాటి వారికి సహాయంచేసిపేరు తెచ్చుకోవటం, పుణ్య కార్య నిర్వహణం, ఈ వార ఫలంగా మీరు గ్రహించాలి. స్త్రీలకు:—శత్రువర్గీయుల వలనబాధ, ఇరుగు పొరుగువారితో మాటపట్టింపులు, స్వల్పంగా ధన లబ్ధికి అవకాశం గలవారం.

కన్య : మీ వ్యాపారోద్యోగాలు ప్రశాంతంగా జరిగిపోతాయి. మీరు విలువగల వస్తు సేకరణ చేయగలరు. మానసికంగా అసంతృప్తి మాత్రం వెన్నాడుతుంది. అన్నీ ఉన్నా, ఏదోపోగొట్టుకున్నట్లు బాధపడుతారు. స్త్రీలకు :—వృత్తిలో అభివృద్ధి, నూతనోద్యోగాలు చాలమందికి ప్రాప్తించటం వారం విశేషంగా భావించి కృషి చేయండి. మేలున్నది.

తుల : రచనా వ్యాసంగంగాని, పత్రికా వ్యాసంగంగాని, నిరాటంకంగా లాభ దాయకంగా, అనుకూలప్రదంగా కొనసాగేమార్గ మున్నది. మీకు పరపతి పెరగటం, అనుకున్నంతకంటే అధికంగా ధనం లభించటం, వ్యాపారస్థులకు నిరాటంకంగా క్రయవిక్రయాలు సాగటం గమనించండి. స్త్రీలకు:—విద్యారంగంలో సాంఘికంగా, నూతన వస్తు సేకరణకు అనుకూలదాయకం.

వృశ్చికం : ధనం అందుతుంది. అవసరాలు తీరుతాయి. కుటుంబంలోని వారికి అనారోగ్య సూచనలు, అందుమూలాన తొందర కనిపించటం,ఇటు అటు పరుగెత్తటం జరిగేమార్గ మున్నది. జాగ్రత్త వహించటం అవసరం గదా ! నూతన వ్యాపారారంభానికి ప్రయత్నించటం, ఈ వార లక్షణంగా భావించి, కృషి చేయండి. స్త్రీలకు:— గోచార గ్రహస్థితి అన్ని విధాలా అనుకూల దాయకం. ధన లబ్ధికి అప్రయత్నసు మార్గము లేర్పడనున్నవి.

ధనుస్సు : ఆలోచించి, చేసిన మీ ప్రయత్నాలకు అంతరాయాలుండవు. ధనలబ్ధి, మనశ్శాంతి, సాటివారి సహాయం, సంఘంలో పేరు అభివృద్ధి చెందటంలాంటి, అనుకూల పరిస్థితులుండగలవు. స్త్రీలకు:—క్రీడారంగంలో, సాహిత్య కళా రంగాలలో అభివృద్ధి సూచక ఫలితములందగలవు. బంధువులతో, మీ ఇంట జరుగగలవు శుభ కార్య విషయంగా గోష్ఠి జరుపగలరు.

మకరం : ఆదాయం వ్యాపార మూలంగానో, కళారంగంవలననో, ఉద్యోగ రీత్యా అయినను అందుకోగలవారం. దూర దేశాన్నుండి, వ్యాపార సంబంధంగా, సుముఖమైన వార్తలందనున్నవి. అధికారులవలన లాభమున్నది. ప్రయత్నించండి. స్త్రీలకు:—రాజకీయంగా అనుకూలత, విలువగల వస్తు సేకరణ, నూతన విషయాలు లాభదాయకమైనవి తెలిసికోవటం సంభవం.

కుంభం : వ్యాపారంలో స్తంభన ఏర్పడనున్నది. అనుకున్న కార్యాలకు విఘ్నాలు ఉత్పన్నం కానున్నవి. అనుకోకుండా వాదోపవాదాలలో తలదూర్చవలసివస్తుంది. జాగ్రత్త ! ఏదో విధంగా అంటే ముఖ్యంగా, వ్యాపార విషయంలో స్వల్పంగా ఆదాయం సంభవం. స్త్రీలకు:—కుటుంబ భారం, ఉద్యోగంలో యిబ్బందులు, ఆశించిన ఫలం అందక పోవటంలాంటి అనానుకూల విషయాలు చెప్పదగిన వారం.

మీనం : ప్రయత్నాలు సాగుతాయి. మిత్రులు, బంధువుల, అధికారుల ఆదరణ లభించగలదు. వ్యాపార వ్యవహారాలలో అనుకూలత గలదు. ధనం అంది యిబ్బందులు తీరుతాయి. స్త్రీలకు:— ప్రయాణ సూచన కొందరకు, ఉద్యోగప్రాప్తి కొందరకు, క్రీడారంగావకాశాలు కొందరకు చెప్ప దగినవారం.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

## మనమూ ప్రభుత్వం

''అది సరే, మిమ్మల్ని ఎక్కడో చూసి నట్లుందే'' అడిగేడు డాక్టర్.

''అవునండీ, నేను ఇందాకట్నించి అదే ఆలోచిస్తున్నాను. గుర్తురావటంలేదు సార్!''

''పోనీ, ఇందాకా మీతో మాట్లాడిన వార్డుబోయ్ గుర్తు ఉన్నాడా ?''

సోమరాజు తల అడ్డంగా ఆడించేడు.

''నాకు మిమ్మల్ని ఎక్కడ చూశానో గుర్తుంది.'' అన్నాడు డాక్టరు.

''ఎక్కడా ?''

''మీ ఆఫీసులో. ఆరుసార్లు మీ ఆఫీసు చుట్టూ, మీ చుట్టూ తిరగటం గుర్తుంది. తిరిగి తిరిగి మీ చేత చీదరింపు చేసుకోవటం గుర్తుంది. ఆ తర్వాత వార్డుబోయ్ 'ఎందుకు సార్ ! నే తెస్తానుగా' అంటూ వెళ్ళి ఇరవై రూపాయలు మీకిచ్చి పంచదార కార్డు తీసుకు రావటం గుర్తుంది.''

సోమరాజుకి నోటమాట రాలేదు.

'అవును. ఈ డాక్టరు పదిసార్లు తిరిగితే, పదిరూపాయలైనా ఇవ్వకుండా, పదిసార్లు తిరుగుతున్నాడు' అని అనుకోవటం గుర్తొచ్చింది.

''అందుకే బహుశా మా వార్డుబోయ్ అలా చెప్పేడేమో! మిమ్మల్ని చూడగానే మీకు పాఠం చెప్పమన్నాడు, వద్దన్నాను. అయినా చెప్పేడన్నమాట. అతని మీద తగినచర్య తీసుకుంటాను. మీరు కాగితం రాసివ్వండి. ఇదిగో, డబ్బు ఉంచండి. కాగితం రాసివ్వండి.''

''వద్దులెండి'' తలొంచుకొని నోట్లు అందుకున్నాడు సోమరాజు.

''వెళ్ళిరండి'' అన్నాడు డాక్టర్.

సోమరాజు వెనక్కి తిరిగేడు.

''వన్ మినిట్. మీరు కొద్ది సేపటి క్రితం ఈ హాస్పటల్ని, ప్రభుత్వాన్ని ఎంత తిట్టుకుని ఉంటారో నేను ఊహించగలను. ఆరోజు నేనూ అలాగే అనుకున్నాను. అయితే ప్రభుత్వం అంటే అదేదో యంత్రం కాదు. 'మవ్వు + నేను=మనం.' ఆ విషయం మనం గ్రహించాలి'' అన్నాడు డాక్టర్.

సోమరాజు బిగుసుకుని నిలబడిపోయేడు